# మహా పత్రిక

CNN తెలుగు

28-02-2026

వరంగల్





03

## డాక్టర్ సుజిత్ రెడ్డిని సన్మానించి అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ వైద్య రంగ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఇటీవల వరంగల్ లోని కాకతీయ మెడికల్ కళాశాల, ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం ప్రకటించిన ఎన్ఆర్ఐ వైద్యులు డాక్టర్ సుజిత్ రెడ్డి పున్నం విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి డాక్టర్ చేసిన సహాయాన్ని గురించి ఎమ్మెల్యే నాయిని సీఎంకు వివరించారు.

### కలెక్టర్ల దూకుడు


06

## శరవేగంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం

### పనులను పరిశీలించిన వరంగల్ ఎంపీ, జిల్లా కలెక్టర్

### పనుల పురోగతి పై అధికారులతో సమీక్ష సమావేశం




04

వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనుల పై ఎంజీఎం సూపరింటెండెంట్, ఎల్ అండ్ టీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఫైర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్మాణ పురోగతిని అధికారులు ఎంపీ, కలెక్టర్ లకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు.

మహా వరంగల్ బ్యూరో

### గ్రేటర్ వరంగల్‌కు

# 100 ఎలక్ట్రిక్ బస్సులు



## హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

### ఆర్టీసీ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

ప్రజారవాణాలో భాగంగా గ్రేటర్ వరంగల్ నగరానికి ప్రభుత్వం వంద ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసిందని, బస్సుల నిర్వహణ కోసం ప్రతిపాదిత స్థలాన్ని త్వరగా అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమ కొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఆర్టీసీ, రెవెన్యూ శాఖల అధికారులతో ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం మడికొండలో ప్రతిపాదిత స్థలం, నిర్వహణ అంశాలకు సంబంధించిన వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.

హనుమకొండ, మహా

## డ్రైవర్లు కంటి చూపుపై దృష్టి సారించాలి


02

ఆరోగ్యంతో పాటు డ్రైవర్లు కంటి చూపు పై ప్రత్యేక దృష్టి సారించాలని కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు.



## సీఎం సహాయనిధి పేదలకు భరోసా

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఆపత్కాలంలో పేదలకు ఆర్థిక చేయూత సీఎంఆర్ఎఫ్ అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.తొర్రూరు పట్టణంతోపాటు,మండలంలోని పలు గ్రామాలకు చెందిన 87 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.43 లక్షల 50వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

02

2
FOLLOW: @ANNTELUGU
28-02-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# డ్రైవర్లు కంటి చూపుపై దృష్టి సారించాలి

- చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను నివారించగలం
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు
- మూడు వందల మందికి కంటి అద్దాలు అందజేత





**వరంగల్ హన్మకొండ మహా:** ఆరోగ్యంతో పాటు డ్రైవర్లు కంటి చూపు పై ప్రత్యేక దృష్టి సారించాలని కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్‌చీఆలైవ్ రెండవ విడత లో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ములుగు రోడ్డు లోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక రిజినయన్ ఐ హస్పటల్, శరత్ ఐ హస్పటల్, కీర్తి హస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు నాలుగు వందలకుపై ఆటో డ్రైవర్లు కంటి పరీక్షలు నిర్వహించుకోగా, మూడు వందలకుపై డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేయడం జరింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరైవ్‌చీఆలైవ్ ప్రారంభించడం జరిగిందని. రోడ్డు నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమని,ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్య



స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్ల పై వుందని, ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమని. అదే విధంగా కంటి చూపు బాగుంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను గుర్తించడం ద్వారా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు, ఏసిపిలు సత్యనారయణ,నర్సింహరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సుజాత, సీతా రెడ్డి,వెంకన్న, మట్టెవాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్, డాక్టర్లు శ్రీదేవి,డా.దిలిప్,రంజన్ కుమార్ వారి సిబ్బంది పాల్గోన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు భరోసా

**87 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొర్రూరు మహా:** ఆపత్కాలంలో పేదలకు ఆర్థిక చేయూత సీఎంఆర్ఎఫ్ అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.తొర్రూరు పట్టణం తోపాటు,మండలంలోని పలు గ్రామాలకు చెందిన 87 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.43 లక్షల 50వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు మరియు అత్యవసర పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు.ఆర్థికంగా, వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల నిమిత్తం అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. సీఎం ఆర్ఎఫ్ ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందన్నారు.పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన పడితే తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామాలలో సీఎం ఆర్ఎఫ్ సద్వినియోగించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, సర్పంచ్ శీను నాయక్, కౌన్సిలర్ ముధసాని సురేష్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, సోమిరెడ్డి దేవేందర్ రాజు, పంజా కల్పన, రమేష్ గౌడ్, వెంకన్న యాదవ్, మహేష్ యాదవ్,ఎర్రం రాజు, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలపై విద్యా కమిషన్ వ్యాఖ్యలు బాధాకరం

**ఎస్టీయూటీ ఎస్ జిల్లా కార్యదర్శి కొరవి సుధాకరా చారి**




**తొర్రూరు మహా:** తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన 'ఏడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ 2026 రిపోర్టులో టీచర్ల కు జీతాలు ఎక్కువగా ఉన్నాయి అనే అంశాన్ని చేర్చడం అత్యంత బాధాకరమని ఎస్టీయూ టీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొరవి సుధాకరాచారి తెలిపారు. శుక్రవారం తొర్రూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు ఉపాధ్యాయుల్లో మనోవేధన కలిగించడంతో పాటు వారి వృత్తి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయనీ అభిప్రాయపడ్డారు. సమాజంలో ఉపాధ్యాయులపై తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందననారు. భారతదేశంలో పలు రాష్ట్రాలతో పాటు వివిధ దేశాల్లో ఉపాధ్యాయ వేతనాలు తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువగా ఉన్నాయనీ గుర్తు చేశారు. విద్యా కమిషన్ తమ పరిధి దాటి ఈ విధంగా ప్రస్తావించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై సమగ్ర అధ్యాయనం చేసి పాఠశాలల పరిస్థితులు, విద్యా ప్రమాణాల పెంపు, విద్యారంగ పురోగతిపై ప్రభుత్వానికి మంచి నివేధిక అందిస్తారని ఆశించామని, ఉపాధ్యాయుల జీతభత్యాలు, ఉపాధ్యాయ నియామక అర్హతలు, పదోన్నతులు వంటి అంశాలను ప్రతికూలంగా ప్రస్థావించడం దురదృష్టకరమని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మూడేళ్లుగా పీఆర్సీ, నాలుగు డీఏలు, పెండింగ్ బిల్లుల రాక ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధ్యాయ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు ఎస్టీయూ టీఎస్ పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గన్నోజు ప్రసాద్, శ్రీరాములు,యాకయ్య, శ్రీనివాస్, రమేష్,ఎస్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన మంచినీటి పైప్ లైన్ పనులకు శ్రీకారం

**దాట్ల సర్పంచ్ కొమ్మినేని మంజుల రవీందర్**



**తొర్రూర్ మహా:** దంతాలపల్లి మండలం, దాట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలోని కొత్త బజారులో కొత్త ఉప్పలయ్య ఇంటి నుండి మిడతపల్లి ఎల్లయ్య, ఇంటి రోడ్డు వరకు నూతనంగా తాగునీటి పైపులైన్ పనులకు సర్పంచ్ కొమ్మినేని మంజుల రవీందర్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అంతేకాకుండా యాసరపు బజార్లో కూడా పైపులైన్ ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఈ పైపులైన్ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దాట్ల సర్పంచ్ కొమ్మినేని మంజుల రవీందర్,ఉప సర్పంచ్ మడతపల్లి మధువార్డు సభ్యులు కోడి స్వరూప, సుకన్య , గ్రామపంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి,మాజీ డైరెక్టర్కాంతారావు,మిడతపల్లి నాగేష్, కృష్ణ ,సుందరయ్య , ఈదుల రాములు, సుధాకర్ కొండ వెంకన్న, ఆవుల దేవేందర్ ,పచ్చిపాల మధు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితర ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి భరోసా

### బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



**మహా వరంగల్ బ్యూరో:** పరకాల నియోజకవర్గం సంగెం మండల ఎలుగు రంగంపేట గ్రామానికి చెందిన గౌడ సంఘం పెద్దమనిషి జనగాం వీరస్వామి సోదరుడు జనగాం జగన్నాథం ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి తో పాటు సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల దేవరాజు, రంగంపేట ఉపసర్పంచ్ పెద్ద గోని శ్వేత, వార్డు మెంబర్లు ఇమ్మడి బాబు గంధ్రతి శ్రీదేవి బెజ్జంకి వీరస్వామి రాజు మాజీ ఎంపీటీసీ జనగాం శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ ఉప్పలయ్య మాజీ మండల కార్యదర్శి నంద్యాల సతీష్ సింగారపు శ్రీను, డి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**మహా వరంగల్ బ్యూరో:** శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం 6 00 సుప్రభాతం 7 00 గంటలకు నిత్య పూజా కార్యక్రమాలతో పాటు శ్రీవారి కల్యాణ మహోత్సవం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు, పచ్చని పందిరి, వేదమంత్రాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈకళ్యాణ మహోత్సవంలో నగరం నలుమూలల నుండి భక్తులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారని ఆలయ ఈ ఓ ఏలపాటి రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాసా చార్యులు, సేవా సమితి అధ్యక్షులు గందె గోవిందరాజులు, సమితి మెంబర్ గందె నవీన్ కుమార్ తెలిపారు. అనంతరం ఈవో గందె నవీన్ కుమార్ తో కలిసి సమితి సభ్యులు శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.





## డాక్టర్ సుజిత్ రెడ్డిని సన్మానించి అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హన్మకొండ మహా:** హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ వైద్య రంగ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఇటీవల వరంగల్ లోని కాకతీయ మెడికల్ కళాశాల, ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం ప్రకటించిన ఎన్ ఆర్ఐ వైద్యులు డాక్టర్ సుజిత్ రెడ్డి పున్నం విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి డాక్టర్ చేసిన సహాయాన్ని గురించి ఎమ్మెల్యే నాయిని సీఎం కు వివరించారు. వైద్య సేవల మెరుగుదలకు, మౌలిక వసతుల విస్తరణకు, ఆధునిక పరికరాల సమకూర్పుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడ నున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా డాక్టర్ సుజిత్ రెడ్డి కేఎంసీ పూర్వ విద్యార్థి కావడంతో పాటు హనుమకొండ వాసి ,విదేశాల్లో స్థిర పడినప్పటికీ సొంత గడ్డ పై ఉన్న మమకారంతో వైద్య రంగానికి చేయూత అందించడం అభినందనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వగ్రామం అభివృద్ధికి ముందుకు వచ్చే ఎన్ఆర్ఐ లు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజిత్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించి అభినందించారు. వరంగల్ ప్రాంతంలో వైద్య సేవల స్థాయిని మరింత పెంచే దిశగా ప్రభుత్వం కూడా అవసరమైన సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యారాణి , విష్ణు రెడ్డి, పాల్గొన్నారు.



# శరవేగంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం

- పనులను పరిశీలించిన వరంగల్ ఎంపీ, జిల్లా కలెక్టర్
- పనుల పురోగతి పై అధికారులతో సమీక్ష సమావేశం





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనుల పై ఎంజీఎం సూపరింటెండెంట్, ఎల్ అండ్ టీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఫైర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్మాణ పురోగతిని అధికారులు ఎంపీ, కలెక్టర్ లకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. 24 అంతస్తుల భవనంలోని వివిధ అంతస్తుల్లో జరుగుతున్న పనులను ఎంపీ, కలెక్టర్లు స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ సేవలు, బెడ్లకు ఆక్సిజన్ లైన్లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, సెంట్రల్ ఏసీ, విద్యుత్ సరఫరా, నీటి పైప్‌లైన్ కనెక్షన్లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ బంకర్లు, ఓపీ, ఐపీ విభాగాలు, ఆపరేషన్ థియేటర్లు తదితర పనులను పరిశీలించారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు వరంగల్‌లోనే అందించాలనే లక్ష్యంతో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని, త్వరలోనే వైద్య సేవలు ప్రారంభం కానున్నాయని ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ హరీష్ చంద్రా రెడ్డి, ఆర్ ఎం ఓ డాక్టర్ రఘునాధ స్వామి, డాక్టర్ మధుకర్ యాదవ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా నార్కోటిక్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి తో కలిసిమాదక ద్రవ్యాల రవాణా నియంత్రణ నివారణ పట్ల అవగాహన కల్పించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల, ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయ దారులను కనిపెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగంచేసి విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దుటకు విద్యాలయాలు, సమాజం మంచి మార్గం నిర్దేశకాలు అవ్వాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు, టీచర్లు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వారి రోజు వారి దినచర్య ఆధారంగా వారి ప్రజ్ఞను అంచనావేసి వారిని భవిష్యత్ తరాలకు వారసులు గా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ట్రస్పోర్ట్ శాఖలు రైల్వే ,బస్సు స్టాండ్స్ ఏరియాల ను తరచూ పోలీసులు పెట్రోలింగ్ చేసినట్లు అయితే మత్తు పదార్థాల నివారణ అరికట్ట వచ్చున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణా లో పెట్రోలింగ్ చేయాలని, స్కూల్స్ కాలేజీల లోని కూడా తరచూ అవేర్నెస్ కల్పించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్ సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ తో మాట్లాడుతూ క్షేత్ర స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాల పరిశీలనలో జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వరంగల్ శుభం, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసీపి నరసయ్య, బి రమేష్ చందర్, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంజిఎం నుండి వ్యక్తి దృశ్యం



**మహా వరంగల్ బ్యూరో:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల గ్రామానికి చెందిన పొలంపల్లి కుమారస్వామి (36) అనే వ్యక్తి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి నుండి అదృశ్యమయ్యారు. బాధితుడి తల్లి రాధమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. కుమారస్వామికి ఈ నెల 24న ఫిట్స్ (మూర్ఛ) రావడంతో మొదట భూపాలపల్లి ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో, ఈ నెల 25వ తేదీ రాత్రి 10:30 గంటల సమయంలో కుమారస్వామి మతి స్థిమితం కోల్పోయి ఒక్కసారిగా బయటకు పరుగెత్తారు. తల్లి రాధమ్మ వెంటాడినప్పటికీ అతను దొరకలేదు. అప్పటి నుండి బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. అదృశ్యమైన వ్యక్తి ఆనవాళ్లు పేరు: పొలంపల్లి కుమారస్వామి వయస్సు 36 ఏళ్లుఎత్తు 5.5 అడుగులు, రంగు చామనచాయ దుస్తులు ఆకుపచ్చ అలాగే తెల్ల చారల షర్ట్, షార్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ప్రస్తుత స్థితి మానసిక స్థితి (మతిస్థిమితం) సరిగ్గా లేదని పైన పేర్కొన్న ఆనవాళ్లు గల వ్యక్తి ఆచూకీ తెలిస్తే వెంటనే వారి కుటుంబ సభ్యులకు 7659999822 నంబర్ కు లేదా మట్టెవాడ పోలీస్ స్టేషన్ 8712685005 నెంబర్ కు సమాచారం అందించగలరని మట్టెవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.

# రాత్రి పూట వెలగాల్సిన లైట్లు పగటి పూట వెలుగుతున్నాయి



**జనగామ మహా:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రధాన రహదారి మధ్యలో అర కిలోమీటర్ పొడవునా చౌరస్తాకు అటూ ఇటూ హైమాక్స్ లైట్లు అమర్చారు టోల్ నిర్వాహకులు.కానీ అవి ఏనాడూ వెలిగిన పాపాన పోలేదు. ఈ మధ్యే లైట్లు వెలగడంతో స్థానికులు, ప్రజలు, దుకాణాదారులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. దాదాపు వారం నుండి రాత్రిళ్ళు వెలుగక పగలు వెలిగే సరికి అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ఇక అసలు సంగతి ఏంటంటే.. ఆటోమేటిక్ సెన్సార్లు పనిచేయకపోవడం వల్లనో లేక సాంకేతిక లోపాల వల్లనో ఇలా పగటిపూట హైమాక్స్ లైట్లు వెలుగుతున్నాయి. దీనివల్ల భారీగా విద్యుత్ వృధా అవుతోంది. రాత్రిపూట మాత్రమే వెలగాల్సిన ఈ లైట్లు పగలంతా వెలుగుతుండటంతోస్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆన్-ఆఫ్ స్విచ్‌లను సరిచేయాలని, ఆటోమేటిక్ వ్యవస్థను సరిగ్గా నిర్వహించాలని ప్రజలు, స్థానికులు, కోరుతున్నారు.

# పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**ధర్మసాగర్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**హనుమకొండ మహా:** హనుమకొండ జిల్లా మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను గురించి కలెక్టర్ తహసిల్దార్ సదానందం ను అడిగి తెలుసుకున్నారు. పహాణీ పత్రాలు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ దశల్లో పురోగతిలో ఉన్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఈజీఎస్, పాఠశాలల్లో అభివృద్ధి పనులు, తదితర వివరాలను ఎంపీడీవో అనిల్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మండలంలో పురోగతిలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించొద్దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.



# జిల్లాలో ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హనుమకొండ మహా:** హన్మకొండ జిల్లాలో ఆహార భద్రత చట్టం సమర్థవంతంగా అమలు కావాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు.సమావేశంలో ఎంఎల్ఎస్ పాయింట్లు, రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలకు బియ్యం పంపిణీ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని కలెక్టర్ ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎన్ ఫోర సిబ్బంది వివరాలు, పీడీఎస్ బియ్యం పంపిణీలో అక్రమాలపై నమోదైన కేసుల స్థితిగతులను జిల్లా పౌర సరఫరాల అధికారి ఎండి. వాజిద్ అలీని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం డీలర్ల నియామకానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. పాత బియ్యం నిల్వల (ఓల్డ్ స్టాక్) వివరాలను సమగ్రంగా సేకరించాలని సూచించారు. వర్షాల కారణంగా హాస్టళ్లు, పాఠశాలల్లో ఎక్కడైనా బియ్యం దెబ్బతిన్నట్లయితే, వెంటనే ప్రత్యామ్నాయంగా నూతన బియ్యం సరఫరా చేయాలని, సంబంధిత వివరాలను జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్‌కు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎండి. వాజిద్ అలీ, జెడ్పీ సీఈవో శేషాద్రి, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, డిఆర్డిఓ మేన శ్రీను, డీఈఓ గిరిరాజు గౌడ్, ఎన్జీవో ప్రతినిధి డాక్టర్ అనితా రెడ్డి, జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ రాకెట్ ట్రయల్ రన్ విజయవంతం

**హనుమకొండ మహా:** భద్రకాళి బండు వద్ద మోడల్ రాకెట్ ట్రయల్ రన్ శుక్రవారం విజయవంతంగా ప్రయోగించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మోడల్ రాకెట్ లాంచింగ్ ట్రయల్ రన్ కోసం ఏర్పాట్లు చేయగా భద్రకాళి చెరువులోని ఐలాండ్ వద్ద నమూనా రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. మోడల్ రాకెట్ రూపకర్త శశాంక్ భూపతి ట్రయల్ రన్ ను విజయవంతంగా ప్రయోగించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ అంజన్ కుమార్, ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెక్రెటరీ డైరెక్టర్ ఎన్. రఘునందన్ కుమార్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ బీమ్ రావు, సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, హనుమకొండ ఏసిపి నరసింహారావు, తదితరుల సమక్షంలో రాకెట్ లాంచింగ్ ట్రయల్ రన్ చేపట్టారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఈ నెల 28 శనివారం సాయంత్రం ఐదున్నర గంటలకు మోడల్ రాకెట్ ను భద్రకాళి బండ్ నుండి ప్రయోగించనున్నారు. ఈ ప్రయోగంతో చారిత్రక వరంగల్ నగరం సరికొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. అదేవిధంగా శనివారం హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో మధ్యాహ్నం 2:30 నుండి 4 గంటల వరకు నిర్వహించే సెమినార్ లో అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించిన వివిధ అంశాలపై వక్తలు ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించి సెమినార్ కు పరిమిత సంఖ్యలో అనుమతి కలదని అధికారులు తెలిపారు.

# గ్రేటర్ వరంగల్‌కు వంద ఎలక్ట్రిక్ బస్సులు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

## ఆర్టీసీ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

**హనుమకొండ మహా:** ప్రజా రవాణాలో భాగంగా గ్రేటర్ వరంగల్ నగరానికి ప్రభుత్వం వంద ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసిందని, బస్సుల నిర్వహణ కోసం ప్రతిపాదిత స్థలాన్ని త్వరగా అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆర్టీసీ, రెవెన్యూ శాఖల అధికారులతో ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం మడికొండలో ప్రతిపాదిత స్థలం, నిర్వహణ అంశాలకు సంబంధించిన వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన వంద ఎలక్ట్రిక్ బస్సులు గ్రేటర్ వరంగల్ పరిధిలో నడుస్తాయన్నారు. మడికొండలో ప్రతిపాదిత ఐదెకరాల స్థలాన్ని ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా హనుమకొండ చౌరస్తా బస్ బే అభివృద్ధి చేయడంపై ఆర్టీసీ, కుడా అధికారులతో ఈ సందర్భంగా చర్చించారు. కాజీపేటలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, మధు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**హనుమకొండ మహా:** హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శనం చేసుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కలెక్టర్ కు ఆలయ ప్రధానార్చకులు, వేద పండితులు ఆశీర్వచనాలను అందించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, దేవస్థానం ఈ ఓ , ఇతర అధికారులు పాల్గొన్నారు.





# తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించండి

## హన్మకొండ జిల్లా కలెక్టర్ జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.. ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ ను క్షేత్రస్థాయిలో సందర్శన

**హన్మకొండ మహా:** వేసవి కాలం లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం బల్దియా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ధర్మసాగర్ లో గల 60 ఎం.ఎల్.డి , 20 ఎం ఎల్ డి నీటి శుద్ధీకరణ కేంద్రాలలో పర్యటించి వరంగల్ మహా నగరానికి మరియు హన్మకొండ జిల్లాలోని గ్రామీణ ఆవాసాలకు తాగునీరు సరఫరా చేసే తీరును పరిశీలించి నిర్వహణ తీరును ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా రా వాటర్ లభ్యత ను గురించి అధికారులను అడుగగా 7.9 టి ఎం సి ల నీరు ఎల్ ఎండి కరీంనగర్ నుండి అందుబాటులో ఉందని, సహజం గా 1 టి ఎం సి నీటి నిల్వలు అందుబాటులో ఉంటే కనీసం 3 నెలల పాటు నగర అవసరాలకు సరిపోతాయని, రిజర్వాయర్ లో గల వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను పరిశీలించిన కలెక్టర్ నగర పరిధి లో పునరుద్ధరించడానికి గల అవకాశాలను పరిశీలించాలని జిడబ్ల్యుఎంసి ఇంజినీరింగ్ అధికారులను సూచించారు. ఇరిగేషన్ ఫేజ్ 3 లో భాగం గా దేవాదుల నుండి ధర్మసాగర్ వచ్చే నీటి సరఫరా తీరును పరిశీలించి అక్కడి నుండి చేరే నీటి పరిమాణాన్ని అడిగి తెలుసుకున్నారు. నగరం లో గల ఫిల్టర్ బెడ్ లలో తాగునీటి సామర్థ్యం, రోజు పంపింగ్ అవుతున్న నీటి పరిమాణం, శుద్ధీకరణ జరుగుతున్న రా వాటర్ తో పాటు నీటి సరఫరా జరుగుతున్న పద్ధతి అడిగి తెలుసుకొని నీటి నాణ్యత ను నిర్ధారించే విధానాలను పరిశీలించి ల్యాబ్ లో ప్రత్యక్షం గా పర్యటించి నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు.ఈ పర్యటన లో కలెక్టర్ వెంట మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ రామాంజనేయులు, ఎన్ ఐ టి మాజీ ప్రొఫెసర్ డా.పాండురంగారావు ఇరిగేషన్ ఈ ఈ మంగీ లాల్ బల్దియా ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.





